


www.manavaarthamirror.com

మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 127 — రంగారెడ్డి — గురువారం 1 ,అక్టోబర్ ,2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వేల:4/రూ

# అదనపు డిక్లరేషన్ అవసరం లేదు

**'సర్'పై వివాదం వేళ.. ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం**

**కొత్త ఓటర్లకు తల్లిదండ్రుల వివరాలు అక్కర్లేదు**

**తాతలు, నానమ్మల వివరాలూ అవసరం లేదు**

**సర్ కొనసాగుతున్న చోట పాత నిబంధనే**

**ఫారం-6 ద్వారా కొనసాగనున్న నిరంతర నమోదు**



**ఢిల్లీ సెప్టెంబర్ 30**

కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారికి ఎన్నికల సంఘం (ఈసీ) కీలక మార్పు చేసింది. 'ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ' (సర్) పూర్తయిన 20 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో **మిగతా 2లో...**

# రబీ పంటల మద్దతు ధర పెంపు

**రబీ పంటల ఎంఎస్‌పీ పెంపునకు కేంద్రం ఆమోదం**

**కుసుమకు అత్యధికంగా రూ.675 పెంపు**

**ఆవాలకు రూ.413, గోధుమకు రూ.25 చొప్పున పెంపు**

**3,715 లక్షల టన్నులకు పెరిగిన గోధుమ సేకరణ**

**ఆరు రబీ పంటలకు రూ.8.36 లక్షల కోట్ల మద్దతు ధర**



**ఢిల్లీ సెప్టెంబర్ 30**

రైతుల ఆదాయం పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2027-28 మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి అన్ని రబీ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)**మిగతా 2లో...**




# ఏపీలో సర్ గడువు పొడిగింపు..

**అక్టోబర్ 10 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం**

**అక్టోబర్ 16న తుది ఓటర్ల జాబితా ప్రచురణ**

**అర్హులైన ఏ ఒక్క ఓటరు మిగిలిపోకూడదనే ఈ నిర్ణయం**

**కొత్త తేదీలపై విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు ఆదేశం**

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమ గడువును భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి పొడిగించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం, తుది ఓటర్ల జాబితాను 2026 అక్టోబర్ 16న ప్రచురించనున్నారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ ప్రక్రియ అక్టోబర్ 9న **మిగతా 2లో...**

# ఇది పేదలకు జరుగుతున్న పట్టాభిషేకం




**విజయవాడలో 26,401 పేద కుటుంబాలకు ఇంటి పట్టాల పంపిణీ**

**రూ.28,112 కోట్ల విలువైన భూములపై హక్కులు కల్పించిన ప్రభుత్వం**

**పేదల ఆత్మగౌరవానికి ఇది పట్టాభిషేకం అని పేర్కొన్న సీఎం చంద్రబాబు**

**అభివృద్ధికి గొడ్డలి పార్టీ అడ్డుపడుతోందని తీవ్ర విమర్శలు**

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో అభివృద్ధి జెట్ స్పీడ్‌తో పరుగులు పెడుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ, విజయవాడలో 26,401 పేద కుటుంబాలకు ఆయన ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. సోమవారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో 'పేదలకు పట్టాభిషేకం' పేరిట నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.**మిగతా 2లో...**

# బ్యాలెట్ పేపర్ విధానం అమలు చేయాలి

**'ఇండియా' కూటమి 6 కీలక డిమాండ్లు**




**పాత ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని డిమాండ్**

**ఓటర్ల జాబితా మార్పుల్లో పూర్తి పారదర్శకత ఉండాలని సూచన**

**ఓటరు తొలగింపుపై కారణాలు, అప్పీల్ అవకాశం కల్పించాలని డిమాండ్**

**ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ విధానం అమలు చేయాలన్న 'ఇండియా' కూటమి**

**ఈసీపై అన్ని రాజకీయ పక్షాలకు విశ్వాసం కలగాలని వ్యాఖ్య**

ఎన్నికల సంఘం (ఈసీ) వ్యవహరిస్తున్న తీరుపై ఇండియా కూటమి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈసీ వైఖరికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టేందుకు కూటమి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరు ప్రధాన డిమాండ్లను వెల్లడించారు. భవిష్యత్ ఎన్నికల్లో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' కు ముందు ఉన్న ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకోవాలని ఇండియా కూటమి **మిగతా 2లో...**



# కాంగ్రెస్‌ను వీడిన వారంతా వెనక్కి రావాలి

**జగన్, మమత, పవార్ కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలన్న మల్లు భట్టి**

**సీఎంతో తనకు ఎలాంటి విభేదాలు లేవని స్పష్టీకరణ**

**నేతలను కులం కోణంలో చూడకూడదని వ్యాఖ్య**

**గ్యారెంటీ పథకాలు ఉచితాలు కావన్న డిప్యూటీ సీఎం**

వైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలున్నాయంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి.**మిగతా 2లో...**

# ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలు.. సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

**అక్టోబర్ 11 నుంచి 20 వరకు ఉత్సవాలు**

**క్యాంపు కార్యాలయంలో ఆహ్వానపత్రిక అందజేత**

**సీఎంకు అమ్మవారి ప్రసాదం, వేదాశీర్వచనం**

**ఉత్సవాల ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం**

**భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఆదేశం**



విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఈ నెల 11 నుంచి 20 వరకు జరగనున్న దసరా మహోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆలయ అధికారులు, ధర్మకర్తల**మిగతా 2లో...**

## కుషాయిగూడ డంపింగ్ యార్డ్‌లో

# భారీ అగ్నిప్రమాదం



- **9 నెలల్లో 5 సార్లు అగ్నిప్రమాదాలు**
- **సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోండి కాలనీ కమిటీల సమాఖ్య డిమాండ్**

**కాప్రా, వార్త మిర్రర్, సెప్టెంబర్ 30:** ఎక్కడ కాప్రా సర్కిల్ పరిధిలోని కుషాయిగూడ డివిజన్, వాసవి శివానగర్ మరియు న్యూ శివసైనగర్ మధ్య, మారుతి ఎన్‌క్లేవ్‌కు ఆనుకుని ఉన్న డంపింగ్ యార్డ్‌లో బుధవారం సాయంత్రం

# 'గజ్వేల్ గడీ' తర్వాత ఇప్పుడు 'సిరిసిల్ల గడీ'ని కూలుస్తాం..

**కేటీఆర్‌పై సీఎం రేవంత్ తీవ్ర విమర్శలు**

**సిరిసిల్లకు రూ.1,500 కోట్ల కేటాయింపు**

**కాంగ్రెస్ నేతకు మంత్రి పదవి హామీ**

**బతుకమ్మ చీరలపై కమీషన్ల ఆరోపణలు**

**దళితుల అంశంలో బీఆర్ఎస్‌పై విమర్శలు**



సిరిసిల్లలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ **మిగతా 2లో...**

# పేదలకు గరిష్ఠ ప్రయోజనం..

**పాలనపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు**



# రంగారెడ్డి జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం బుట్టదాఖలా?




## నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులు.. చర్యలు ఎక్కడ?

## డీఎంహెచ్ఓ నిర్లక్ష్య వైఖరిపై సర్వత్రా విమర్శలు




**రంగారెడ్డి, మన వార్త మిర్రర్ :** జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం అమలు తీవ్ర వివాదాస్ప దంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తోన్న కార్పొరేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, ఆస్పత్రులు, క్లినిక్‌లపై చర్యలు తీసుకోవడంలో అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం రంగారెడ్డి? జిల్లా లో సక్రమంగా అవలు కావడం లేదనే విషయాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శా ఖాధికారి (ఐవీసూ) డాక్టర్ స్వరాజ్యలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె "మా సిబ్బంది క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తున్నారు" అంటూ దాటవేత ధోరణిని అవలంబించడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. చట్టం అమలు కోసం బాధ్యతా యుతంగా కృషి చేయాల్సిన డీ ఎం హెచ్ ఓ క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించకుండా దాటవేత ధోరణిని అవలంబించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. జిల్లాలోని ఏ ఆసుపత్రిలో నిబంధనల ప్రకారం చట్టాన్ని అమలు చేస్తున్నారో చెప్పాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ? జిల్లాలో ?అనువ తులు లేని ఆస్పత్రుల హల్‌చల్: జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎలాంటి అర్హతలు, రిజిస్ట్రేషన్లు లేకుండానే ప్రైవేటు క్లినిక్‌లు, నర్సింగ్ హోమ్‌లు నిర్వహిస్తూ రోగ ల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అయినా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగం అనుమతులు లేని ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, క్లినిక్ లపై ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే, అధికారులు మాత్రం తాము క్రమం తప్పకుండా దాడులు నిర్వహిస్తున్నామని చెప్పి చేతులు దులుపుకుంటున్నారు.

**చట్టం అమలులో వైఫల్యం:** క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం క్రమం తప్పకుండా తనిఖీలు చేసి, అక్రమంగా నడుస్తున్న కేంద్రాలపై సీజ్ చేయాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో పరిస్థితులు దానికి భిన్నంగా ఉన్నాయని వాదనలు వినిపిస్తు న్నాయి. ప్రజల ఆరోగ్య భద్రతపై జవాబుదారీతనంతో వ్యవహరించాల్సిన డీఎంహెచ్‌ఓ, కేవలం తనిఖీల పేరు చెప్పి బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్, క్లినిక్ లపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు. రంగారెడ్డి జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని కచ్చితంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ఆసుపత్రులలో అందించే చికిత్సకు సంబంధించి ధరలను రోగులకు తెలిసే విధంగా బోర్డు పై ప్రదర్శించకపోయినప్పటికీ, బాధ్య తారహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లాలో ప్రస్తుతం ఏ కార్పొరేట్ ఆసుపత్రి, ఆసుపత్రులలో నర్సింగ్ హోమ్, క్లినిక్ లలో కనీసం చట్టం అమలు చేయడానికి నిర్వాహకులు ఆసక్తి ప్రదర్శించకపోయినప్పటికీ, పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# మల్కంబ్ క్రీడ ప్రదర్శిస్తున్న విద్యార్థి

- విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి
- ఎంఈఓ గురువారావు



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 29** విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని మండల విద్యాధికారి గురువారావు సూచించారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్ ప్రాంగణంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరే షన్ ఆఫ్ ఇండియా) అండర్ 14, అండర్ 17 బాలబాలికల మల్కంబ్ ఎంపిక పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను గురువారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ ఎంపిక పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన అండర్ 14, అండర్ 17 విభాగాల బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. క్రీడాకారుల ప్రతిభ నైపుణ్యం, క్రీడా ప్రదర్శన ఆధారంగ ఎంపికైన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ఐ మల్కంబ్ పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. అనంతరం గురువారావు మాట్లాడారు. మల్కంబ్ క్రీడ విద్యార్థులలో శారీరక దృఢత్వం, సమతుల్యత, ఏకాగ్రత, చురుకుదనం, క్రమశిక్షణ పెంపొందించడంలో ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

**రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు**

అండర్ 14 బాలికలు ఎన్.వైష్ణవి, ఎం.మేఘన, పి.హరిణి, కె.కావ్యశ్రీ, హర్షిత, ఎన్.నిత్యశ్రీ, అండర్ 14 బాలురు బి.చరణ్, వేదమానస్, డి.యశ్వంత్, విఘ్నేశ్, సంజయ్‌కుమార్, బి.ఆదిత్య, అండర్ 17 బాలురు దీక్షిత్, యు.రాధేశ్యామ్, పి.శశాంక్, జి.చిద్విలాస్, కె.కరణ్, ఎ.సాయికార్తీక్, అండర్ 17 బాలికలు ఏ.ఆకాంక్ష, ఎన్.మోక్షిత, కె.కృతిక, ఎ.వైష్ణవి, ఎస్.సాహితీ, జి.ప్రణవి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీఏ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమూర్తి, ఎస్‌జీఎఫ్ మండలకార్యదర్శి లింగయ్య, కొయ్యలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మట్టయ్య, ట్రినిటీ హైస్కూల్ ఛైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ కమ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, తెలంగాణ మల్కంబ్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.గోపాల్, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరేద్దాం ఎమ్మెల్యే : బండారి

## గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు,ఎన్నికల సన్నద్ధతపై చర్చ

**కాప్రా, వార్త మిర్రర్, సెప్టెంబర్ 30:** మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గంలో కీలక సమావేశం నిర్వహించారు. బుధవారం ఏ ఎస్ రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పలు ముఖ్య అంశాలపై నాయకులు, కార్యకర్తలు, బాధ్యులతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చించారు. ముఖ్యంగా అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించడం, ఓటర్ల నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టడం, ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై చర్చించారు. మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్ల జాబితా పునఃసిద్ధం చేసే ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రతి స్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హత కలిగిన ఒక్క పట్టభద్రుడి పేరు కూడా ఓటరు జాబితాలో నమోదు కాకుండా ఉండకూడదని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ప్రభుదాస్, పార్టీ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, వంజరి ప్రవీణ్ కరిపే, షేర్ మణెమ్మ, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వరరావు,బేతాళ బాలరాజ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# వజ్రమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 29** కాంగ్రెస్‌పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్ మాతృమూర్తి రెండు రోజుల క్రితం మరణించగా విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలోని పబ్బు రాజుగౌడ్ నివాసాన్ని సందర్శించి, పబ్బు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పబ్బు రాజుగౌడ్‌తోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్‌ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయ ఛైర్మన్ కంచర్ల అశ్విన్‌రెడ్డి, కౌన్సిలర్ బద్రి గాలయ్య, నాయకులు సుర్వి నర్సింహాగౌడ్, కొయ్యడ సైదులుగౌడ్, పక్కీరు వంశీధర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, దొనకొండ కృష్ణ పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే : బండారి



**కాప్రా, వార్త మిర్రర్, సెప్టెంబర్ 30 :** మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్నపూర్ణ కాలనీ అమ్మవారి చౌరస్తా, నరసింహ నగర్ మదర్ మీరా హై స్కూల్ సమీపంలో, ఓల్డ్ మీర్పేట్ దర్గా సమీపంలో, ఎన్టీఆర్ నగర్ అమ్మవారి ఆలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తూ, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈసీ నగర్ లో బాక్స్ డ్రైన్ పనుల పరిశీలన



**కాప్రా, వార్తా మిర్రర్, సెప్టెంబర్ 30 :** చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీ నగర్‌లో రెండు కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిపై కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేస్తూ, వర్షాకాలంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభు గౌడ్, కాలనీ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గౌడ్,సతి రెడ్డి,మల్లేష్,రాజు గౌడ్, మధు,ప్రసాద్,నవనీత,నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో ఉచిత విద్య కోసం విద్యార్థుల నిరసన




**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 30....** ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు నిరసన చేపట్టారు. ఓయూ ఇంజినీరింగ్ కళాశాల వద్ద యువజన సేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువజన సేన నాయకుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఉచిత విద్యను అమలు చేయడంతో పాటు విద్యార్థులపై ఫీజుల భారాన్ని తగ్గించాలని కోరారు. ప్రైవేటు విద్యను నియంత్రించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్య, భోజన, వసతి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## హైదరాబాద్‌లో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ జాతీయ సమావేశాలు

**- అక్టోబర్ 2 నుంచి 4 వరకు సమావేశాలు.. 3న 'శిక్షా భూషణ్' పురస్కారాల ప్రదానం**






**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 30:** అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ ఆధ్వర్యంలో జాతీయ కార్యనిర్వాహక కమిటీ సమావేశాలు హైదరాబాద్‌లో అక్టోబర్ 2 నుంచి 4 వరకు నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డా. ఈ. యాదయ్య తెలిపారు. మూడు రోజుల పాటు ఉదయం 9 గంటల నుంచి ఉప్పల్‌లోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయ౦ంలో సమావేశాలు జరగనున్నాయి.సమావేశాల్లో భాగంగా అక్టోబర్ 3న సాయంత్రం 5.30 గంటలకు నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ సెంటర్‌లో అఖిల భారతీయ శిక్షా భూషణ్ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. విద్యా రంగానికి విశేష సేవలందించిన ముగ్గురు ప్రముఖులను ఈ సందర్భంగా ప్రతిష్ఠాత్మక శిక్షా భూషణ్ పురస్కారాలతో సత్కరించనున్నారు.యూజీసీ మాజీ చైర్మన్ ప్రొ. ఎం. జగదీశ్ కుమార్, ఐఐఎం బెంగళూరు మాజీ ప్రొఫెసర్, డీన్ ప్రొ. బి. మహాదేవన్, విజ్ఞాన విహార విద్యాసంస్థల మాజీ ప్రిన్సిపాల్ డి. రామకృష్ణ రావులకు ఈ పురస్కారాలు అందజేయనున్నారు.కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ సహ సర్కార్యవాహ్ ముకుంద సి.ఆర్. ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్ అధ్యక్షుడు ప్రొ. నారాయణ్‌లాల్ గుప్తా అధ్యక్షత వహించనున్నారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామీజీ కార్యక్రమానికి విచ్చేసి ఆశీస్సులు అందించనున్నారు.మూడు రోజుల పాటు జరిగే ఈ జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా పలువురు విద్యావ ేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యా రంగ నిపుణులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## భ్రమరాంబిక ప్రాపర్టీస్ ప్రధాన కార్యాలయంలో రియాల్టర్ కవిత సీతారాం జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన సి.ఎండి బండారు మనుదీప్**



**ఎల్బీనగర్ మన వార్త మిర్రర్ ప్రతినిధి** ఎల్బీనగర్ భ్రమరాంబిక ప్రాపర్టీస్ ప్రధాన కార్యాలయంలో రియాల్టర్ కుడుముల కవిత సీతారాం జన్మదిన వేడుకలను కార్యాలయ సిబ్బంది, ఘనంగా నిర్వహించారు. కవిత జన్మదిన వేడుకకు హాజరైన భ్రమరాంబిక ప్రాపర్టీస్ అధినేత బండారు మనుదీప్, భ్రమరాంబిక ప్రాపర్టీస్ మార్కెటింగ్ డైరెక్టర్లు గణేష్ సాగర్, శ్రీనివాస్, అర్జున్, రవి, క్రాంతి, సాయి ఐశ్వర్యా రెడ్డి, మాధవి పాల్గొని కేక్ కట్ చేసి కవిత సీతారాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, బండారు మనుదీప్ మాట్లాడుతూ కవిత సీతారం రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు ల్యాండ్స్ పై ఇన్వెస్ట్ చేసే విధంగా కృషిచేసి వారి ఆర్థిక అభివృద్ధిలో నిలదొక్కుకునేలా, వారి పిల్లల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి పాఠశాలల పోటీల్లో రాయికల్ మండలం ముందంజ

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30** ఇటీవల జగిత్యాల జిల్లా కోరుట్ల లో జరిగిన జిల్లా స్థాయి పాఠశాలల క్రీడల్లో భాగంగా అండర్ 14 బాలికల కబడ్డీ లో ప్రథమ, అండర్ 17 బాలుర విభాగంలో ప్రథమ, అండర్ 14 బాలుర విభాగంలో ద్వితీయ స్థానం లు సాధించి జిల్లా స్థాయి లో మూడింటిలో కప్ లు సాధించి జిల్లా స్థాయి లో రాయికల్ మండలం క్రీడల్లో రాణిస్తున్నట్లు మండల విద్యాధికారి రాఘవులు, ఎస్.జి.ఎఫ్, కార్యదర్శి రాజగోపాల్ తెలిపారు. క్రీడల్లో రాణించి విద్యార్థిని, విద్యార్థులను, తహసీల్దార్ నాగార్జున, ఎం. పి. డి.ఓ. చిరంజీవి, పి డి లు క్రిష్ణ ప్రసాద్, గంగాధర్, సుజాత, రమేష్, కిషోర్ కుమార్, గంగాధర్, ప్రతాప్, సుప్రియ, ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.



# కుషాయిగూడ డంపింగ్ యార్డ్‌లో భారీ అగ్నిప్రమాదం

**- 9 నెలల్లో 5 సార్లు అగ్నిప్రమాదాలు**

**- సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోండ**

**కాలనీ కమిటీల సమాఖ్య డిమాండ్**



**కాప్రా, వార్త మిర్రర్, సెప్టెంబర్ 30:** ఎక్కడ కాప్రా సర్కిల్ పరిధిలోని కుషాయిగూడ డివిజన్, వాసవి శివానగర్ మరియు న్యూ శివసైనగర్ మధ్య, మారుతి ఎన్‌క్లేవ్‌కు ఆనుకుని ఉన్న డంపింగ్ యార్డ్‌లో బుధవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. చెత్తకుప్పలో మొదలైన మంటలు నిమిషాల్లోనే వేగంగా వ్యాపించి చుట్టుపక్కల ప్రాంతాల్లో భయాందోళనలకు గురి చేశాయి.డంపింగ్ యార్డ్‌లోని పెద్ద చెట్లు కూడా పూర్తిగా కాలిపోయాయి. దట్టమైన పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేయడంతో స్థానికులు,పక్క కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సమాచారం అందుకున్న వెంటనే మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ జోన్ కుషాయిగూడ పోలీసులు, అగ్నిమాపక సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడానికి తీవ్రంగా శ్రమించారు. అయితే ఒక్క ఫైర్ ఇంజన్‌తో మంటలు పూర్తిగా అదుపులోకి రాలేదు.దీంతో స్థానికులు వెంటనే మరో రెండు ఫైర్ ఇంజన్లను పంపించాలని అధికారులను కోరారు.డంపింగ్ యార్డ్‌కు ఆనుకుని ఉన్న గుడిసెల్లో డోర్-టు-డోర్ చెత్త సేకరించే కార్మికులుగా పనిచేసే సుమారు 100 కుటుంబాలు నివసిస్తున్నాయని, ఈ భారీ అగ్నిప్రమాదం వల్ల వారి ప్రాణాలకు తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.గత తొమ్మిది నెలల్లో ఒకే ప్రాంతంలో 5 సార్లు అగ్నిప్రమాదాలు జరగడంపై కాప్రా సర్కిల్ కాలనీ కమిటీల సమాఖ్య ప్రతినిధులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదాలకు గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# శుభ్రతనిచ్చే పారిశుధ్య కార్మికులకు గౌరవమిద్దాం

**- వారి ఆరోగ్యానికి ప్రాధాన్యతనిద్దాం**

**-తాజ్ పూర్ గ్రామంలో "స్వచ్ఛతా హి సేవా 2026" కార్యక్రమం లో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం**



**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష -శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్వచ్ఛతా హి సేవా - 2026 ిలంవజూ17 - అక్టోబర్ 02ి కార్యక్రమాలుసెప్టెంబర్ 30 కార్యక్రమంలో భాగంగా తాజ్ పూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో మండల వైద్యాధికారులు కుంటా సురేష్ మరియు వారి వైద్య బృందం నేతృత్వంలో గ్రామ పారిశుధ్య సిబ్బందికి మరియు వృద్ధులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.మరియు సిబ్బంది పనుల్లో భద్రత కోసం వ్యక్తిగత రక్షణ పరికరాలు, సేఫ్టీ కిట్ లు అందజేశారు. వాటితో పాటు ఆయుష్మాన్ భారత్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సామాజిక ఆరోగ్య భద్రత కార్డులు మరియు నమస్తే గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగింది.వారి సేవలను గుర్తించి శాలువాతో సన్మానించి గౌరవించుకోవడం జరిగింది.

**భువనగిరి మండల ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ**

గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం సహకారం తో నిత్యం గ్రామ పరిశుభ్రత బాధ్యత లు నిర్వర్తిస్తూ, ప్రజల ఆరోగ్యం కోసం చేసే వారి సేవలు ఎంతో అమూల్యమైనవి అని ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బంది కి ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయడం, వారికి ఆరోగ్య భద్రత మరియు నమస్తే కార్డులు ఇవ్వడం ఎంతో మంచి విషయమని వారు అన్నారు. అదేవిధంగా పారిశుధ్య సిబ్బంది విధి నిర్వహణలో మాస్కులు, గ్లౌజులు, కాళ్లకు బూట్లు, వంటి జాగ్రత్త లు పాటించి తమ ఆరోగ్యం కాపాడుకోవలసిన అవసరం ఎంతో ఉంది అని సూచించారు.

**గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ మాట్లాడుతూ**

తాజ్ పూర్ గ్రామ పారిశుధ్య సిబ్బంది ప్రతి రోజు సకాలంలో విధులకు హాజరై చెత్త సేకరణ, మొక్కలకు నీరు పోయడం, చెత్త తో డంపింగ్ యార్డులో సేంద్రియ ఎరువు తయారీకి సంబంధించి చురుకుగా పనిచేయడం, ఎప్పిటకప్పుడు డ్రైనేజీ ల శుభ్రత, పర్యవేక్షణ వంటి ఎన్నో పనులు సూచించిన విధంగా చేస్తూ ప్రజల ఆరోగ్యం కోసం పనిచేసే వారి ఆరోగ్యం మాకు ఎంతో అవసరమని అందులో భాగంగా ఈ రోజు ఈ వైద్య శిబిరం ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం తో పాటు వారికి ఆరోగ్య భద్రత భీమా కార్డులు మరియు నమస్తే గుర్తింపు కార్డులు జారీచేయడం జరిగింది అని,పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం బాగుంటేనే సమాజం సురక్షితంగా ఉంటుంది అని ఈ సందర్భంగా వారిని సగౌరవంగా సన్మాంచుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు......




# హిందూ ధర్మాన్ని దేవుళ్లను విదేశీయులు ఆరాధిస్తుంటే.... కనిపించడం లేదా...

**- లేకుంటే దేవుళ్ళ శాపానికి గురవుతావు**

**- ఎన్నికల్లో దేవుళ్లను పూజించిన విషయం మరిచిన సీఎం ం**

**- ఇకనుండి మసీదులకే వెళ్ళండి**

**భాజపా ఎండోమెంట్ సేల్ ధార్మిక రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ ఆర్ నరేష్ కుమార్**

**వార్త మిర్రర్ శంకర్ పల్లి మున్సిపల్ సెప్టెంబర్ 30.** హిందూ దేవుళ్లను ధర్మాన్ని సంస్కృతిని విదేశీయులు సైతం వచ్చి కొలిచి ఆరాధిస్తున్న విషయాన్ని మర్చిపోయారా సిఎం ఎన్నికల్లో గెలవాలని ఎక్కడ గుడి కనపడితే అక్కడ మొక్కిన మీరు ఇప్పుడు దేవుళ్ళని వెక్కిరిస్తారా విభజించి మాట్లాడతారా ఇకనుండి మీరు మసీదులకే వెళ్ళండి అని భాజాపా ఎండోమెంట్ సేల్ ధార్మిక రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ ఆర్ నరేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల శివుని రామున్ని వేరు చేసి మాట్లాడుతూ హిందూ జాతిని అవమానించే విధంగా విభేదాలు కలిగేలా రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం హిందూ ధర్మానికి ద్రోహం చేసినట్లే అని ఇకనుండి ఆయన మజీద్ లకే వెళ్లాలని బుధవారం నాడు హిందూ కార్యకర్తలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ చిన్నప్పటినుండి రాముని గుడికి వెళ్ళి శివుని గుడికి వెళ్లి హనుమంతుని గుడికి వెళ్లి అమ్మవారి గుడికి వెళ్లి పుణ్యక్షేత్రాలలో నదీ స్నానాలు చేసిన సీఎం ఓదాన్ని మరిచి ఇలా మాట్లాడడం ప్రజాస్వామ్యానికి అవమానకరమని పేర్కొన్నారు. ఒక సీఎంగా అన్ని కులాల వారిని సమానంగా చూస్తూ ఒక కులాన్ని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఉదాహరణకు కాంగ్రెస్ అంటే తుర్క తుర్క అంటే కాంగ్రెస్ అని చెప్పిన సీఎంను మిమ్మల్ని చూస్తున్నామని మండిపడ్డారు. ఇకనుండి అయినా ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని లేకుంటే ఆ దేవుళ్ళ శాపానికి గురై మళ్లీ మాట్లాడకుండా అవుతారని ఈతో పలికారుఈ కార్యక్రమంలో రావులపల్లి రాజు జంగయ్య ముదిరాజ్ రాములు గౌడ్ రావులపల్లి జంగయ్య కాశయ్య గౌడ్ భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# భూ రీ సర్వేను సకాలంలో పూర్తి చేయాలి

**- భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు**
**- తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్**
**- భూ రికార్డుల ఖచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి**



**ములుగు, సంక్రాంతి వార్త మిర్రర్ 30.** జిల్లాలో భూ రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి నిర్దేశిత పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ, రెవెన్యూ డివిజనల్ అధికారులతో కలిసి జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో భూ రీ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో భూ రీ సర్వే పనుల పురోగతి, భూముల సరిహద్దుల నిర్ధారణ, రికార్డుల నవీ కరణ తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. క్షేత్రస్థాయిలో సర్వే పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భూముల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.భూభారతి, సాదా బైనామాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను జాప్యం లేకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అర్హులైన దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా అధికారులు పనిచేయాలని పేర్కొన్నారు. భూ రికార్డుల ఖచ్చితత్వం వల్ల భవిష్యత్తులో వివాదాలు తగ్గే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సర్వే ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించి పనులు నిరాటంకంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పారదర్శక సేవలు అందించడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష

**- ఓటర్ల నమోదు ప్రక్రియపై దృష్టి**
**- ఉప్పల్‌లో నాయకులతో సమావేశం**
**- అర్హులంతా ఓటర్లుగా నమోదు కావాలి**



**హైదరాబాద్, వార్త మిర్రర్ సప్టెంబర్ 30.** మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గంలో కీలక సమావేశం నిర్వహించారు. డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఎన్నికల సన్నద్ధత, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియపై నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాల్సిన అవసరాన్ని సమావేశంలో ప్రస్తావించారు. ఓటర్ల నమోదు ప్రక్రియను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కార్యాచరణపై చర్చించారు. పట్టభద్రుల్లో అవగాహన పెంచి అధిక సంఖ్యలో నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్ల జాబితా పునఃసిద్ధం చేసే ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవడానికి అవసరమైన దరఖాస్తులను సకాలంలో సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతంగా చేపట్టాలని అన్నారు. అర్హత ఉన్న ఒక్క పట్టభద్రుడి పేరు కూడా జాబితాలో నమోదు కాకుండా మిగలకూడదని స్పష్టం చేశారు. ఇందుకోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల నమోదు అత్యంత కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత, పట్టభద్రుల్లో అవగాహన పెంచి ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ప్రాంతంలో ప్రత్యేక చర్యలు తీసుకుని నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ బాధ్యులు పాల్గొన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి భవిష్యత్ కార్యాచరణపై కూడా సమావేశంలో చర్చించినట్లు నాయకులు తెలిపారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు

**- ప్రతి పాఠశాలలో 'నో డ్రగ్స్' బోర్డులు**
**- మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి**
**- అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం**




**జనగామ, వార్త మిర్రర్ , సెప్టెంబర్ 30.** జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, రవాణా, విక్రయాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్‌తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తుల ఆరోగ్యానికే కాకుండా కుటుంబ వ్యవస్థ, విద్యా రంగం, యువత భవిష్యత్తు, సమాజ భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతుందని కలె క్టర్ పేర్కొన్నారు. మాదకద్రవ్యాల సరఫరా, రవాణా, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే స్పందించేలా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.పాఠశాలల పరిసర ప్రాంతాల్లో పొగాకు ఉత్పత్తులు, గుట్కా తదితర వస్తువుల విక్రయాలను అరికట్టేందుకు తరచూ తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనిస్తూ అవసరమైన సహాయం అందించాలని కోరారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో 'నో డ్రగ్స్' సందేశంతో బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలు, రవాణాకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు టోల్ ఫ్రీ 1908 నంబర్‌ను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కనిపించేలా ప్రదర్శించాలని సూచిం చారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ఊరిని మురికికూపంగా మార్చేశారు

**మణుగూరు, సంక్రాంతి న్యూస్, సెప్టెంబర్30:** మణుగూరు మండలంలోని సమితి సింగారంను మురికి కూపంగా మార్చారని చెత్త ఎక్కడికక్కడే పేరుకుపోయిన పారిశుధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. బుధవారం సమితి సింగారం గ్రామ పంచాయతీ కార్యదర్శికి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు మాటల్లాడుతూ మణుగూరు మేజర్ పంచాయతీలో భాగమైన సమితి సింగారంలో నెలలు గడుస్తున్నా చెత్తను ఎత్తే నాథుడే కరువయ్యారని, ఊరిని మురికికూపంగా మార్చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలకవర్గం పారిశుధ్యంపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. సమితి సింగారం సమస్యలపై పంచాయతీ యంత్రాంగం త్వరితగతిన స్పందించకపోతే బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో భవిష్య త్తులో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బకాయి పడ్డ 12 లక్షల రూపాయలను చెల్లించండి



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30** జగిత్యాల జిల్లా రాయికల్ సహకార సంఘానికి బకాయి పడ్డ 12 లక్షల పైచిలుకు రూపాయలను చెల్లించాలని కోరుతూ సంఘం పాలకవర్గం సభ్యులు, సంఘ సభ్యులైన పలువురు రైతులు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.12 లక్షల రూపాయలను వీలైనంత తొందరలో చెల్లించాలని కోరారు కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి అందుబాటులో ఉన్న నిధుల లభ్యత మేరకు ప్రతినెలా కొంతమేర చెల్లిస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయికల్ సహకార సంఘం అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రవికుమార్, రైతులు పడగల రవీందర్ రెడ్డి, కురుమ మల్లారెడ్డి, కొయ్యేడి మైపాల్, జిల్లాల సుధాకర్, బేతి సత్యం, ముత్యంరెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సభకు తరలి వెళ్లిన సంజయ్ కుమార్ సైన్యం




**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సిరిసిల్ల లో జరిగే భారీ బహిరంగ సభకు జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామం నుండి పెద్ద వాహనాల శ్రేణితో నాయకులు, కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లడం జరిగింది.

## రాయికల్ మండల కార్యదర్శుల నూతన కమిటీ ఎన్నిక



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 30** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పంచాయితి కార్యదర్శులు అందరూ సమావేశం అయి ఈ క్రింద తెలుపబడిన నూతన కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగింది. రాయికల్ మండల నూతన కార్యవర్గం నూతన అధ్యక్షులు గా రాజారెడ్డి, జనరల్ సెక్రటరీ : డి.నరేష్, ట్రెజరర్ గా రమ్య కృష్ణ, ఉపాధ్యాక్షులుగా సిహెచ్.రాజశ్రీ, ఎండీ .అమిర్ ఎన్నికయ్యారు.

## సీఎం వ్యాఖ్యలపై తార్నాక లో బీజేపీ ఆందోళన



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 30:** ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి శ్రీరాముడు, పరమశివుడిపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తార్నక ఎక్స్‌రోడ్స్ వద్ద బీజేపీ నాయకులు ఆందోళన నిర్వహించారు. అరెస్టులకు వ్యతిరేకంగా నినదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మహంకాళి జిల్లా ఇంటెలెక్చువల్ సెల్ ఇన్‌చార్జ్ శ్రీరామ్, డివిజన్ అధ్యక్షుడు కరుణాకర్, రాగి శ్రీనివాస్, సుబ్బారావు, సతీష్‌రెడ్డి, శివకుమార్ గౌడ్, నాకా నాగేష్, దేవా తదితరులు పాల్గొన్నారు.శ్రీరాముడు, పరమశివుడు కోట్లాది మంది భారతీయుల ఆరాధ్య దైవాలని నాయకులు పేర్కొన్నారు. దైవ విశ్వాసాలను రాజకీయ విభజనలకు ప్రతీకలుగా చూపకుండా అన్ని వర్గాల విశ్వాసాలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జై శ్రీరామ్.. హర హర మహాదేవ్ అంటూ నినాదాలు చేశారు. నిరసన సందర్భంగా ఓయూ పోలీసులు నాయకులు బలవంతంగా జీపులో ఎక్కించుకొని స్టేషన్కు తరలించారు.